జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com



గురువారం | 18-12-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 540 పేజీలు: 4 వెల : రూ.7


* జిల్లాలో 80 శాతం క్వారీలు టీడీపీ నేతలవే * క్వారీల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు, బ్లాస్టింగ్‌లు * ప్రమాదాల బారిన చుట్టుపక్కల గ్రామస్థులు * మితిమీరుతున్న అనుచరుల ఆగడాలు * అధికారులపై కూడా పెత్తనం * కూటమి ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న నేతలు * ఓ క్వారీ విషయమై ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య పోటీ * ఇటీవల అసెంబ్లీ సాక్షిగా రచ్చరచ్చ

# ఈ క్వారీలు.. ఎమ్మెల్యేల తాలూకావట!



**శ్రీకాకుళం, డిసెంబర్ 17 (వార్త):** జిల్లాలోని 80 శాతం క్వారీలు నిర్వహిస్తుంది.. టీడీపీ నేతలేనట. వారంతా ఎమ్మెల్యేగారి తాలూకేనట. నిబంధనలు పక్కన పెట్టి, ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తూ కాసులు చేసుకుంటున్నారట. కొందరు కొండలను గుల్ల చేస్తూ కంకరను ఇష్టారాజ్యంగా దోచేసుకుంటున్నారట. సంబంధిత అధికారులు ఇదేంటని అడిగితే.. ఏం ఉద్యోగం చేయాలని లేదా.. ఎమ్మెల్యేకు ఫోన్ చేస్తాం.. మాట్లాడండి అని అనుచరులు చెబుతుండడంతో మనకెందుకులే అని వెనుదిరుగుతున్నట్టు ఆ శాఖలోని కొందరు బహిరంగంగానే చెప్పుకుంటున్నారట. ఈ క్వారీల వెనుక ఎమ్మెల్యేల హస్తం ఉందో లేదో గాని వారి అనుచరులు మాత్రం ఎమ్మెల్యే గారి తాలూకా అన్న మాటలను మాత్రం పరిస్తున్నే ఉన్నారని బహిరంగంగా విమర్శలు మాత్రం ఉన్నాయి. ఓ క్వారీ విషయమై ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య పెద్ద రాద్ధాంతమే జరిగింది. ఈవిషయమై ఇటీవల అసెంబ్లీ సాక్షిగా ఓ ఎమ్మెల్యే ప్రస్తావించడంతో రచ్చరచ్చ అయింది. అలాగే ఇటువంటి ఘటనపైనే ఓ ఎమ్మెల్యేపై ఆ పార్టీ నేత అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీనిపై సీఎం సైతం సీరియస్ అయినట్టు సమాచారం.

## కరిగిపోతున్న కండలు..

జిల్లాలోని పచ్చటి కొండలు కరిగి పోతున్నాయి. ఇవి కొండలు అనే ఆనవాళ్లు కూడా లేకుండా పోతున్నాయి. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు, ఆమదాలవలస, హిరమండలం, మెళియాపుట్టి, పొందూరు, ఆమదాలవలస తదితర మండలాల్లోని కొండలను కొందరు టీడీపీ నేతలు లీజుకు తీసుకున్నారు.



అధికారికంగా కొన్ని, అనధికారికంగా మరి కొన్ని కొండలను తవ్వేస్తూ కంకరను తరలించుకుపోతున్నారు.

## ఇష్టారాజ్యంగా బ్లాస్టింగ్‌లు

పలు క్వారీల్లో నిబంధనలకు వ్యతిరేకంగా బ్లాస్టింగ్‌లు జరుగుతున్నాయి. పట్టపగలు క్వారీల్లో రాళ్లు పేలుస్తున్నారు. ఈ పేలుళ్ల వల్ల క్వారీ చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఇళ్లకు బీటలు వారుతున్నాయి. సమీపం లోని పొలాల్లో పనిచేస్తున్న వారికి రాళ్లు తగిలి గాయాలపాలవుతున్నారు. కొత్తూరు మండలంలోని మదనాపురం పంచాయతీ పరిధిలోని ఒక క్వారీలో మంగళవారం రాళ్లు పేల్చడం వల్ల పలువురు గాయాలపాల య్యారు. రాజకీయ నేతల అండదండ లతోనే క్వారీ యాజమాన్యం పేట్రేగిపోతు న్నారన్న విమర్శలు ఉన్నాయి. జిల్లాలోని పలు క్వారీలపై ఫిర్యాదులు ఉన్నప్పటికీ సంబంధిత యాజమాన్యాలకు పలువురు ఎమ్మెల్యేలకు సంబంధాలు ఉండడం, వారి కుటుంబీకులే నిర్వహించడం వల్ల అవి బుట్టదాఖలవుతున్నాయన్న గుసగుసలు ఉన్నాయి.



# వేధిస్తే.. ఫిర్యాదు చేయండి

* వర్సిటీల్లో ఐసీసీ టీఎంలు తప్పనిసరి
* పోక్సోపై అవగాహన అవసరం
* రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ
* ట్రిపుల్ ఐటీలో విద్యార్థినుల సమస్యలపై ఆరా

**శ్రీకాకుళం, డిసెంబర్ 17 (వార్త):** విద్యార్థినులు, మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని తక్షణం తగు చర్యలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. బుధవారం ఎచ్చెర్ల ఐఐటి యూనివర్సిటీ ఆధ్వ ర్యంలో లైంగిక వేధింపులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. లైంగిక వేధింపులను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు ఆచరించే విధానంపై విద్యార్థులకు ఆమె వివరించారు. భయంతో ఉండకూడదని, ధైర్యంగా ఉండాలన్నారు. మహిళలు ఎక్కువ ఉన్నచోట ఐసీసీ టీంలు తప్పనిసరిగా ఉండాలని, అప్పుడే అంతర్గత సమస్యలు తెలుసు కునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా చైర్మన్, ఎచ్చెర్ల ఐఐఐటి ఛాన్సలర్ ప్రొఫెసర్ కొత్తా మధుమూర్తి, ఎచ్చెర్ల ఐఐఐటి డైరెక్టర్ కె.బాలాజీ, పరిపాలనాధికారి డా.రామకృష్ణ, డీన్ డా.శివరామకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



* సభ్యులకు తెలియకుండా పది లక్షలు రుణం మంజూరు * ప్రతి నెల 10వేలు వడ్డీ కట్ * మూడు నెలల తర్వాత తెలియడంతో సభ్యులు ఆందోళన * సీఎఫ్‌ను నిలదీసిన సభ్యులు * బెదిరింపులకు పాల్పడుతున్న సీఎఫ్ * చర్యలు తీసుకుంటామన్న ఏపీఎం

# వెలుగులో.. చీకటి కోణం



**సంతబొమ్మాళి, డిసెంబర్ 17(వార్త):** బ్యాంకులకు, డ్వాక్రా సభ్యులకు మధ్య అనుసంధానంగా ఉండి బాధ్యతగా వ్యవహరించవలసిన వెలుగు కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు (సీఎఫ్) నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సభ్యులకు శాపంగా మారింది. వివరాల్లోకి వెళ్తే నౌపడ గ్రామానికి చెందిన మదర్ థెరిస్సా గ్రూప్ సభ్యులకు తెలియకుండా నౌపడ వెలుగు సీఫ్ డి.సాయిలక్ష్మి పది లక్షల రూపాయలు సెప్టెంబర్ నెలలో నౌపడ స్టేట్ బ్యాంక్ లో రుణం మంజూరు చేయించారు. మంజూరు చేసిన ఈ మొత్తాన్ని మదర్ థెరిస్సా పొదుపు ఎకౌంట్‌లో జమ చేశారు. రుణం మంజూరు చేసినట్లు సీఎఫ్ మూడు నెలలు కావస్తున్న సభ్యు లకు చెప్పలేదు. దీంతో సభ్యుల తెలియకుండా పొదుపు అకౌంట్ నుండి ప్రతినెల పదివేల రూపాయలు చొప్పున మూడు నెలల పాటు 23వేల రూపాయలు కట్ అయింది. బుధవారం పొదుపు, లోన్ బ్యాంకు బుక్‌లను సభ్యులు పరిశీలించగా అసలు విషయం వెలుగు చూసింది. దీంతో సీఎఫ్ సాయిలక్ష్మిని సభ్యులు నిలదీశారు. మాకు తెలియకుండా మా సంతకాలు, ఫోటోలు లేకుండా, తీర్మానం చేయకుండా పది లక్షల రూపాయలు రుణం ఏ విధంగా మంజూరు చేయించావని ప్రశ్నించారు. రుణం మంజూరు చేయించిన తర్వాత కూడా మూడు నెలలు కావస్తున్న మాకు ఎందుకు చెప్పలేదని, రుణం డబ్బులు మా చేతికి రాకపోయినా ప్రతి నెల 10 వేల రూపాయలు చొప్పున రూ.23వేలు వడ్డీ కింద బ్యాంకు జమ చేసుకున్నారని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. కమీషన్ కోసం మమ్మల్ని బలి పశువులు చేశావంటూ సభ్యులు మండిపడ్డారు. రుణం మంజూరు అయినది, లేనిది ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సిన బాధ్యత మీదేనని సీఎఫ్ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో పాటు సభ్యులను బెదిరింపులకు పాల్పడడం కోసమెరుపు. రుణం డబ్బులు మా చేతికి రాకపోయినా వడ్డీ చెల్లించామని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారంటూ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీనిని ఏపీఎం శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా సీఎఫ్‌పై చర్యలు తీసుకుంటామన్నారు.



## వికసిత భారతాన్ని నిర్మించేందుకు కృషి

**జి.సిగడాం, డిసెంబరు 17(వార్త):** స్వదేశీ విధానంతో వికసిత భారతాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పైల విష్ణుమూర్తి, ఎఎంసీ ఉపాధ్యక్షుడు బురాడ వెంకటరమణ పిలుపునిచ్చారు. బుధవారం ఎందువ, గెడ్డకంచరాం,బాతువ,డిఆర్ 'వలస,జాడ పాఠశాలల్లో ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో బాగంగా స్వదేశీ వస్తువులు వాడకంపై అవగాహ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ య వతకు, పిల్లలకు స్వదేశ్ బావాన్ని అలవరచుకొనేలా చూడాలన్నారు. స్వదేశీ మన నిత్య జీవన విధానంగా మారాలని, మన దేశంలో తయారైయ్యే వాటికే ప్రాధాన్యత ఇచ్చేలా ఉండాలన్నారు. ఏ దేశమైనా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాదించినప్పుడే అంతర్జాతీయ వేదికలపై తన వానిని బలంగా వినిపించగలదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం,పందూరి అప్పారావు,ముద్దాడ త్రినాధరావు, కుమారాపు అప్పన్న, ఎం. చిరంజీవి,ముద్దాడ గౌరి,పోలిరాజు ఉమామహేశ్వరరావు, భాస్కరరావు, తది అయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైల్వే అండర్ పాసేజీ పనులు వేగవంతం చేయండి

**ఇచ్ఛాపురం, డిసెంబరు 17(వార్త):** రైలు ప్రయాణికుల ప్రయోజనాల కోసం ఇచ్ఛాపురంలో అవసరమైన అవసరాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్ జె బేహారా( స్టేషన్ మేనేజర్), కి వినతిపత్రం అందజేశారు.

ఈ మేరకు స్టేషన్ కన్సలేటెటివ్ తొలి సమావేశం జరిగింది.కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జి (అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మంజూరైనది)ని లిఫ్ట్ సౌకర్యంతో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ పశ్చిమ వైపు వరకు పొడిగించడం అవసరమని అన్నారు. ప్రస్తుతం కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్లాట్ ఫారం 1 మరియు 2%ః%3 మధ్య నిర్మాణంలో ఉందని తెలిపారు. రైల్వే స్టేషన్ పశ్చిమ వైపు నుండి టికెట్ కౌంటర్ మరియు వెయిటింగ్ హాల్ సౌకర్యంతో రైలు ప్రయాణికులకు ప్రవేశ సౌకర్యం కల్పించడం అవసరం. ఒడిశాలోని చికిటి అసెంబ్లీ నియోజకవర్గం మరియు ఇచ్ఛాపురం మండలం గ్రామాలకు చెందిన చాలా మంది రైలు ప్రయాణికులు పశ్చిమ వైపు ప్రవేశ ద్వారాన్ని ఉపయోగిస్తున్నారని చెప్పారు. ప్రయాణికుల కోసం చిన్న వెయిటింగ్ షెడ్లను ఏర్పాటు చేయండని కోరారు. అందుబాటులో ఉన్న అన్ని మరుగుదొడ్లు తెరిచి, ఉపయోగించడానికి సిద్ధంగా ఉండేలా చూడాలని కోరారు. కొత్త భవనంలో తల్లుల పాలిచ్చే గదిని ఏర్పాటు చేయలని, రైల్వే స్టేషన్‌లో అధీకృత లైసెన్స్ పొందిన పోర్టర్లను నియమించలాని కోరారు. రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అవసరమైన అన్ని చోట్ల ర్యాంప్ సౌకర్యం కల్పించండి, పాత ఫుట్ ఓవర్ బ్రిడ్జికి కూడా ర్యాంప్ సౌకర్యం కల్పించండని కోరారు. పార్కింగ్ స్టాండ్ వద్ద షెల్టర్ సౌకర్యం కల్పించండి మరియు అధిక ఛార్జీల వసూలును నియంత్రించాలని కోరారు. రైల్వే స్టేషన్ దక్షిణ మరియు ఉత్తర వైపున మంజూరైన రోడ్ అండర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. కొలిగాం-ఇచ్ఛాపురం రోడ్డులోని ఎల్ సి గేట్ 329 వద్ద నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. విశాఖపట్నం- షాలిమార్. పూరి- బెంగళూరు గరీబ్రథ్, షాలిమార్- వాస్కోడగామా అమరావతి ఎక్స్ప్రెస్ భువనేశ్వర్-చెన్నై వీక్లీ ట్రైన్ లకు హాల్ట్ కల్పించాలని కోరారు. రాష్ట్ర సరిహద్దు పట్టణమైన ఇచ్ఛాపురం లేదా బ్రహ్మపూర్ నుండి విజయవాడకు వెళ్లడానికి ప్రతిరోజూ రాత్రి రైలు సౌకర్యం అవసరమని కోరారు. ఈ సమావేశంలో వి కె ప్రసాద్,ఉల తిరుమల రావు , దేవరపల్లి గోపాల్ రావు, ఉప్పాడ శంకర్ రెడ్డి డి అర్ యూ సి సి సభ్యులు కట్ట సూర్యప్రకాశ రావులు పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు డివిజన్ ల్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, ఇంజినీరింగ్ అధికారులు సంజీవ్ మిస్త్రీ, ప్రేమ్ కుమార్, గోపాలకృష్ణ, తపన కుమార్ సాహు, స్టేషన్ మేనేజర్ జె బేహారా పాల్గొన్నారు.



## నాణ్యత లోపిస్తే సహించేది లేదు



**పలాస, డిసెంబరు 17(వార్త):** మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు హెచ్చరించారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఆరో వార్డు అంతర కుడ్డ గ్రామంలో బీటీ రోడ్ నుండి స్మశాన వాటికకు ఐదు లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంగ నిధులు తో సిసి రోడ్డు పనులు పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను పనులు నాణ్యవంతంగా వేగవంతంగా చేయమని, మున్సిపల్ అభివృద్ధికు సహకరించాలని కోరారు. అభివృద్ధి పనుల్లో తేడా జరిగితే ఎంతటి వారైనా విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం వీధుల్లో ఉన్న మిగతా సీసీ రోడ్స్,డ్రైన్స్ ను సివిల్ పనులను ప్రారంభించమని డిఈ కనకరాజుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎక్స్ కౌన్సిలర్ రాట్టాడు మాధవరావు, సనపల నరసింహామూర్తి, గున్న నరసింహమూర్తి, గున్న పద్మలోచన, అడఈశ్వరరావు, మూడుమంచి జోగారావు, వనప చిట్టయ్య, ఇతర గ్రామ పెద్దలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేతల కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**జి.సిగడాం, డిసెంబరు 17(వార్త):** చేనేత కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపీ మండల అద్యక్షుడు కుమరాపు రవి కుమార్ అన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) చొరవతో ఇటీవల సంబవించిన మోందా తుఫాన్ కారణంగా కూటమి ప్రభుత్వం విడుదల చేసిన నిత్యవసర సరుకులను దేవరవలస గ్రామంలో 100 చేనేత కుటుంబాలకు ఒక్కోక్క కుటుంబానికి 50కేజీల బియ్యం, కేజీ చెప్పోన కందిపప్పు, చింత పండు, బంగాళ దుంపలు,తదితర నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, వెంకటరావు మాష్టారు, బోగాది అప్పలనాయుడు, జక్కంపూడి దాసు, కోల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్సర్స్ డే వేడుకలు



**పలాస, డిసెంబరు 17(వార్త):** పెన్షన్ సమస్యలు, బ్యాంకు సేవలు, ట్రెజరీ సహాయాలపై చర్చలు నిర్వహించి, ప్రతినెలా సమావేశాలు ఏర్పాటు చేయాలని పేన్షన్స్ అధ్యక్షులు తమ్మినేని మాధవరావు సూచించారు. బుధవారం పెన్సర్స్ డే వేడుకల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో సన్మాన గ్రహీతలకు సన్మానం చేశారు. సన్మానం పొందిన వారిలో బమ్మిడి సుబ్బారావు, (తెలుగు పండిట్), గణే కూర్మయ్య (ఉపాధ్యాయుడు), ఎం.సుభూషణ్‌రావు(వర్క్ ఇన్స్పెక్టర్), పైల మల్లేశం (ఉపాధ్యాయుడు),ఆకుల నరసింహులు (ప్రధానోపాధ్యాయులు), కెల్లి రామారావు (పీఈటి), కంచరాన పురుషోత్తం (ఉపాధ్యాయుడు), మల్లా ప్రకాశరావు (పంచాయతీ సెక్రటరీ), బమ్మిడి అప్పారావు (ఉపాధ్యాయుడు),కె.అప్పలస్వామి (కుక్), పి.నారాయణరావు(డిప్యూటీ తహసల్దార్), నౌగాపు రాజులు (ఉపాధ్యాయుడు), తెప్పల కృష్ణ మూర్తి(ఏఎస్ డబ్ల్యువో) సన్మానం చేశారు. సన్మాన గ్రహీతలను పలువురు అభినందించారు.

## సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన డిప్యూటీ డీఈఓ



**నరసన్నపేట, డిసెంబరు 17(వార్త):** నేటి విద్యార్థులు విజ్ఞానపరంగా మరింత చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ డీఈఓ ఆర్. విజయ కుమారి అన్నారు. బుధవారం నరసన్నపేట పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఆమె పాల్గొని ప్రదర్శనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సైన్స్‌పై అవగాహన పెంపొందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు, ప్రయోగాలు అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సైన్స్ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు

**పలాస, డిసెంబరు 17(వార్త):** విద్యాశాఖ ఆధ్వర్యంలో పలాస రైల్వే క్రీడా మైదానంలో బుధవారం డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు సీహెచ్.సత్యం (పలాస), చిన్నారావు (నందిగాం), ఎస్ రామకృష్ణ (కవిటి), ఎం.లక్ష్మణరావు (మందస), వివిధ మండలాల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. న్యాయ నిర్ణేతలుగా పి.తవిటయ్య, తోటారావు, సిహెచ్.పద్మలోచనం, ఎస్.రామారావు, ఎస్.చంద్రశేఖర్, పి.గజేంద్ర, రవికాంత్, ఆర్.శ్రీనివాసరావు, గణేష్, ప్రకాశ్ తదితరులు వ్యవహరించారు. తొలిరోజు పోటీలో ఇచ్ఛాపురం మండలంపై నందిగాం, పలాస మండలంపై సోంపేట, కవిటిపై మందస జట్లు విజయాలు నమోదు చేసుకున్నాయి.



## పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయకేతనం



**పలాస, డిసెంబరు 17(వార్త):** ఈనెల 11, 12 తేదీలలో నగరంపల్లి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన 76వ పలాస నియోజకవర్గ గ్రిగ్ పోటీలలో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాకారులు విజయకేతనం ఎగరవేశారు. జూనియర్ బాలుర క్రీడాంశంలో ఖోఖో రన్నర్స్, వాలీబాల్ రన్నర్స్, బ్యాడ్మింటన్ విన్నర్స్, టెన్నికాయిట్ విన్నర్స్ తో గేమ్స్ ఛాంపియన్షిప్ సాధించారు. బాలికల విభాగంలో వాలీబాల్ రన్నర్స్ గా నిలిచారు. సీనియర్ బాలుర విభాగంలో ఖోఖో విన్నర్స్, వాలీబాల్ విన్నర్స్, బ్యాడ్మింటన్ విన్నర్స్, టి.దిలీప్‌కుమార్ 200 మీటర్స్ తృతీయ స్థానం, సీనియర్ బాలికల విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ విన్నర్స్, 100 మీటర్ల పరుగు పందెంలో ఆర్.నీరజ తృతీయ స్థానం సాధించారు. గెలుపొందిన క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పి.తవిటయ్య, బి.శంకర్రావు ఆర్.శ్రీనివాసరావును పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి.రవికుమార్ పాఠశాల సిబ్బంది కార్యదర్శులు పి.కృష్ణారావు, ఆర్. సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె .తారక్ అభినందనలు తెలియజేశారు.

## కానిస్టేబుల్ కొలువులకు 26 మంది ఎంపిక



**జి.సిగడాం, డిసెంబరు 17(వార్త):** నూతన పోలీస్ కానిస్టేబుల్ కొలువులకు జి.సిగడాం మండలం నుండి ఎంపికైన 26 మందకి ఎస్సై వి.సందీప్ కుమార్ అభినందనలు తెలిపారు.

మండలంలో పలు గ్రామాల నుంచి ఎంపికై వారు మంగళగిరిలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షం, చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నట్లు పేర్కొన్నారు. వీరికి ప్రభుత్వ జాబితా ఉత్తర్వులు మేరకు ఈ నెల తేది.22 నుంచి శిక్షణ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు.వీరికి ఆయా గ్రామాల పెద్దలు, యువకులు, తల్లిదండ్రులు పలువురు అభినందనలు తెలిపారు.

## పకడ్బందీగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేపట్టాలి



**జి.సిగడాం, డిసెంబరు 17(వార్త):** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ జి.రామకృష్ణారావు సచివాలయ ఉద్యోగులను అదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ వివిధ శాఖ ఉద్యోగులతో రెండు పూటల సమీక్ష నిర్వహించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహించడానికి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.గ్రామంలో తమకు కేటాయించిన ఏ ఒక్క ఇల్లు, కుటుంబం వదలకుండా సర్వే చేసేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఈ సర్వేపై శిక్షణ మాస్టర్ ట్రైనర్ వి.మనోజ్ పంచాయితీ కార్యదర్శులకు తదితర సచివాలయ సిబ్బందికి అవగాహన అంశాలపై పలు సూచనలు తెలిపారు.



## నరసన్నపేట అభివృద్ధిపై ఎమ్మెల్యే బగ్గు సమీక్ష



**నరసన్నపేట, డిసెంబరు 17 (వార్త):** నరసన్నపేటలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బుధవారం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సాయి ప్రత్యూష పాల్గొన్నారు. రాజుల చెరువు అభివృద్ధి, గెడ్డయ్య పేట వద్ద బరియల్ గ్రౌండ్ ఏర్పాటు, రహదారుల అభివృద్ధి వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు ఉపయోగపడే పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రగతి నివేదికలను తరచుగా సమర్పించాలని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకూడదని ఆదేశించారు. నరసన్నపేటను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారుల సమన్వయం అత్యవసరమని పేర్కొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**మందస, డిసెంబరు 17(వార్త):** బహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి ఇటీవల బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లిన ఆరుగురు ఉపాధ్యాయులను ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. టి.దీనబంధు, కె.ప్రకాషరావు ఎం.దీప్తి, ఆర్.వెంకటరమణ, వసంతరావు, కృష్ణారావులను గ్రామ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలకు చేసిన సేవలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.కేశవరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాలిన మాధవరావు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు కర్రి తాతారావు, సాలిన జగన్నాయకులు, పాలిన జోగారావు, పాలిన దేవరాజు, సార భాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీఎస్టీఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా చక్రపాణి



**పలాస, డిసెంబరు 17(వార్త):** స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఏ) శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులుగా చక్రపాణి ప్రధాన్ నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సప్పటి మల్లేసు, పంచాది గోవిందరాజులు బుధవారం తెలియ జేశారు. చక్రపాణి ప్రధాన్ పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒరియా స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఈయన నియామకం పట్ల ఆ సంఘం నాయకులు తమ్మినాన చందనరావు, నెమలిపురి విష్ణుమూర్తి, మజ్జి చిన్నబాబు, మెట్ట గోపాల కృష్ణ, నాగవంశపు సురేష్ తదితరులు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా చక్రపాణి ప్రధాన్ మాట్లాడుతూ మైనారిటీ లాంగ్వేజ్ చెందిన తనను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం ఆనందగా ఉందన్నారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## మండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ విజయవంతం

**సారవకోట, డిసెంబరు 17(వార్త):** సారవకోటలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం విజయవంతంగా సాగిందని మండల విద్యాశాఖ అధికారులు మద్దు వెంకటరమణ, భూలక్ష్మి తెలిపారు. బుధవారం సారవకోట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడం, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు, ప్రయోగాలు ప్రశంసనీయంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైన్స్ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రైతు సేవా కేంద్రాలను సందర్శించిన టీడీపీ నాయకులు

**మందస, డిసెంబరు 17(వార్త):** మందసలోని రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన రాద్ధాంతంపై రైతు సంఘ నాయకులు ఫిర్యాదు మేరకు తెలుగుదేశం పార్టీ మందస మందస అధ్యక్షుడు భావన దుర్యోధన, మందస పీఏసీఎస్ అధ్యక్షుడు తమిరియా భాస్కరావు మందస రైతు సేవా కేంద్రం సందర్శించారు. అక్కడ సమస్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తీసుకొని వచ్చిన ట్రాక్టర్ కు ఎటువంటి వెహికల్ నెంబర్ లేనందున.. ట్రక్ సీట్ తీయడం వీలు కాలేదని చెప్పడం జరిగిందనారు. సమస్యను వారికి తెలియ పరిచి ఆ సమస్యను పరిష్కరించారు. ఎటువంటి అవంతరాలు లేకుండా, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఆయా సిబ్బంది పూర్తి బాధ్యత తీసుకోవాలని చెప్పారు. మందస మండలంలోని పిడిమందస, నర్సింగపురం, కొంకాడపుట్టి, సాబకోట, బాలిగాం రైతు సేవా కేంద్రాలకు సందర్శించి, అక్కడి సిబ్బంది తో ధాన్యం సేకరణ, ట్రక్ సీట్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు రానీయవద్దని సూచించారు.




# ప్రభుత్వ కళాశాలలో చేరండి

**ఇచ్ఛాపురం, డిసెంబరు 17(వార్త):** ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య, సౌకర్యాలు,ఉన్నాయని , ప్రభుత్వ బాలాకల జూనియర్ కళాశాలు నాణ్యమైన విద్య అందుతోందని కళాశాల అధ్యాపకులు ప్రియా సుధాకర్ అన్నారు

ఈదుపురం, లొద్దపుట్టి స్కూల్లో అవగాహన సమావేశం నిర్వహించారు. 2026 ఇంటర్ మీడియాట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి బుధవారం అడ్మిషన డ్రైవ్ ప్రారంభంచారు. ఈదుపురం జడ్పీ ఉన్నత పాఠశాల, ఒరియా ఉన్నత పాఠశాల, ధర్మపురం, లొదపుట్టి పాఉన్నత పాఠశాలల్లో సంబంధిత ప్రధాన ఉపాధ్యయుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించరు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లుడునూ. వేల విలువ చేస్తే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు కేవలం ఉచితంగా ప్రభుత్వం అందుస్తోందన్నారు. ఇంకా సైన్స్ విధ్యార్థులకు ఉచితంగా ఎంసెట్, జెఈఈ మెయిన్స్, అడ్వాన్స మెటీరియల్, నాణమైన మధ్యాహ్న భోజనం, పోష కాహార చిక్కలను అందిస్తున్నామన్నారు. తమ కళాశాల విద్యర్థులు ప్రతిస్వాత్మక ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉచిత ప్రవేశాలు పొందుతు న్నారని చెప్పారు. అద్యాపకులు . కరుణాకరరావు, వై. జనార్ధనరావు, బి. లత తదితరులు పాల్గొన్నారు.



## లింగ వివక్షత నిర్మూలనకు సమష్టి కృషి



**నరసన్నపేట, డిసెంబరు 17(వార్త):** సమాజంలో లింగ వివక్షతను పూర్తిగా రూపుమాపే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఏపీఎంలు అప్పల రామయ్య, హేమ సుందర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం నరసన్నపేట వెలుగు కార్యాలయంలో ఏపీఎంలు, సీసీలు, సీఎఫ్లతో కలిసి లింగ వివక్షతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లింగ వివక్షత వల్ల సమాజ అభివృద్ధి దెబ్బతింటుందని, మహిళలు, బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించినప్పుడే సమాజం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సమస్యపై గ్రామస్థాయిలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అవగాహన కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సిబ్బంది తెలిపారు. ప్రజల్లో లింగ సమానత్వంపై అవగాహన కల్పించే దిశగా నిరంతర కార్యక్రమాలు చేపడతామని, ఇందుకు వెలుగు సిబ్బంది సమిష్టిగా పనిచేస్తారని ఈ సందర్భంగా వెల్లడించారు.

## స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలి



**సారవకోట, డిసెంబరు 17(వార్త):** గ్రామాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సారవకోట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) మురళీమోహన్ కుమార్ సూచించారు. బుధవారం సారవకోట మండలం పెద్దలంబ గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో, స్వచ్ఛతకు అడుగులు వేయాలని, పారిశుద్ధ్య పనులు తప్పనిసరిగా క్రమబద్ధంగా కొనసాగాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో చెత్త పేరుకుపోకుండా రోజువారీ శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, అక్కడి నిర్వహణ విధానాలపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. గ్రామ స్వచ్ఛతకు సంబంధించి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా పనిచేయాలని సిబ్బందికి సూచిస్తూ, పరిశుభ్ర గ్రామమే ఆరోగ్యవంతమైన గ్రామమని ఎంపీడీవో స్పష్టం చేశారు.

## పాఠశాలల్లో శత శాతం హాజరు సాధించాలి



**సారవకోట, డిసెంబరు 17(వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శత శాతం హాజరు నమోదు అయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని మండల విద్యాధికారి (ఎంఈఓ) మడ్డు వెంకటరమణ సూచించారు. బుధవారం సారవకోట మండలం చిన్న కిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు పట్ల ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ వహించాలని, పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు తక్షణమే సమాచారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎందుకు గైర్హాజరయ్యారో కారణాలు అడిగి తెలుసుకుని, పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన ఎంఈఓ, హాజరు శాతం పెంపుదలతో పాటు బోధన నాణ్యత మెరుగుపర్చడంపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు కీలకమని ఆయన స్పష్టం చేశారు.

## ఆకట్టుకున్న మండల స్థాయి సైన్స్ ఫెయిర్

**ఇచ్ఛాపురం, డిసెంబరు 17(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మండల స్థాయి సైన్సు ఫెయిర్ నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ ను ఎం ఈ ఓ లు కూర్మాన అప్పారావు, విశ్వనాథం , ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలురు)ప్రిన్సిపాల్ శరత్ బాబు,ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి లు ప్రారంభించారు. మొత్తం 16 పాఠశాల లు పాల్గొన్నాయి. 50 ప్రాజెక్ట్ లు ప్రదర్శించారు. ఇందుకు గాను సామూహిక విద్యార్థి కేటగిరిలో కొలిగాం, మోడల్ స్కూల్, పురుషోత్తపురం, వ్యక్తిగత విద్యార్థి విభాగంలో పురుషోత్తపురం, ఉపాధ్యాయ విభాగంలో కొలిగాం ఎన్నిక అయ్యావి. వీరు జిల్లా స్థాయిలో జరుగు ఎగ్జిబిషన్ లో 19 న శ్రీకాకుళం లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉత్సహంగ పాల్గొన్నారు.గైడ్ టీచర్స్ కూడా పాల్గొన్నారు. విజేతలు ను అందరు మండల విద్యాశాఖాధికారులు అభినందనలు తెలియజేసారు.



# చోరీలను అరికట్టేదెన్నడు?

### - వరుస దొంగతనాలతో

### ఆందోళన చెందుతున్న పాఠశాల సిబ్బంది

**పలాస, డిసెంబరు 17(వార్త):** గురుదాసుపురము పంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో ఉన్న శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ప్రశాంతినిలయము వారి ఆశీస్సులతో శ్రీ సత్యసాయి స్టేట్ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ సత్యసాయి విద్యావిహార్ ప్రాంగణంలో గల క్రీడా మైదానము చుట్టూ ఉన్న జింక్ ఫ్లాగ్ పోల్స్ గత నెల నవంబర్ 4వ తేదిన 12 పోల్స్ చోరీకి గురయ్యాని, ఈనెల16 తేదీ న 31పోల్స్ మొత్తము 43 పోల్స్ దొంగలించబడ్డాయని శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్ల రామేశ్వరం కాశీబుగ్గ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పాతవాటికి ఇదివరలో పిర్యాదు చేసి ఉన్నామని, కాశీబుగ్గపోలీస్ వారికి అప్పుడే తగు చర్యలు చూసుకోవలసిందిగా కోరమని చెప్పారు. గతంలో చర్యలు తీసుకోనకపోవడము వలన మంగళవారం మరల దొంగతనము జరిగి 31 పోల్స్ తీసుకొని పోయారు, నిన్నటి దొంగతనమునకు పిర్యాదు ఇచ్చామని తెలిపారు.



ఇప్పటికైన పోలీస్ లు తగు చర్యలు తీసుకొని ఇటువంటి దొంగతనాలు జరగకుండా చర్యలు చేపట్టి దొంగతనాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

# నిరుపయోగంగా పాఠశాల భవనం

### -నరసన్నపేటలో రెండేళ్లుగా మూతపడ్డ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల



**నరసన్నపేట, డిసెంబరు 17(వార్త):** నరసన్నపేట పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (న్యూ) గత రెండేళ్లుగా పూర్తిగా నిరుపయోగంగా మారింది. విద్యార్థుల చేరికలు లేకపోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను డిప్యుటేషన్పై ఇతర పాఠశాలలకు బదిలీ చేయడంతో ఈ పాఠశాల నిర్వీర్య స్థితికి చేరిందని స్థానికులు తెలిపారు. పక్కా భవనం, తగిన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నప్పటికీ, పాఠశాలను వినియోగంలోకి తీసుకురావడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణ ప్రాంతంలో ఉండటంతో ఈ పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశం ఉన్నప్పటికీ, సరైన ప్రణాళిక లేకపోవడంతో మూతపడ్డట్టే మారిందని అంటున్నారు. విలువైన ప్రభుత్వ ఆస్తి ఇలా నిరుపయోగంగా ఉండటం పట్ల స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఈ పాఠశాలను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సమీప ప్రాంతాల విద్యార్థులను ఇక్కడికి కేటాయించి భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం

**పలాస, డిసెంబరు 17(వార్త):** ఉద్యోగ విరమణ చేసిన వారంతా ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని, దీంతో సమస్యలు పరిష్కరించుకోగలమని పలువురు వక్తలు అన్నారు. జాతీయ పెన్షనర్ల డే మందస పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం భవనంలో మండల పింఛనుదారుల ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు అంపోలు త్రినాథరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంపోలు త్రినాథరావు, ప్రధాన కార్యదర్శి వాయలపల్లి నారాయణరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులంతా ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమస్యల సాధనకు అంతా ఏకంగా ముందుకు సాగాలని కోరారు. పరిష్కారం కాని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉద్యోగం చేస్తున్నప్పుడు జ్ఞాపకాలను వారంతా గుర్తు చేసుకున్నారు. వృద్ధప్యంలో ఉన్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పెన్షనర్ల సమస్యలను గుంట కేశవరావు, మజ్జి బాబూరావు వివరించారు. జి.వెంకటస్వామి, సీహెచ్ మోహనరావు, సింహచలమాలికోలను దుశ్శాలువలతో సన్మానించారు. అంతకు ముందు పెన్షనర్ల పితామహుడు ధర్మస్వరూప నకరా చిత్రపటానికి శిస్తు నవీన్ చంద్ర, గొర్లె సాంబమూర్తి, కె.మోహనరావు పూలమాల వేసి, ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. నకరా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సీనియర్ పెన్షనర్లు టి.కేశవరావు, డి.కృష్ణారావు, సింగరాయి, రాజాన పార్వతి, కొర్నాన సరోజనిలను ఘనంగా సన్మానించారు. 2026 జనవరిలో లైఫ్ సర్టిఫికెట్స్ మన సంఘ భవనానికి సమర్పించడం జరుగుతుందన్నారు. బకాయి పడ్డ మూడు డీఆర్ లు, వెంటనే చెల్లించాలని, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని సమావేశంలో తీర్మానించారు.



## హరిపురం పరిధిలో రేపు విద్యుత్ అంతరాయం



**మందస, డిసెంబరు 17(వార్త):** హరిపురం పరిధిలో ఈ నెల 19న విద్యుత్ సంఫరాకు అంతరాయం ఉంటుందని జూనియర్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. హరిపురం సబ్ స్టేషన్ పరిధిలో గల హరిపురం టౌన్, బాలిగాం, ఉద్దానం రట్టి, అంబుగాం, లొహరిబంద, నారాయణపురం, పిడిమందస, సువర్ణాపురం పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు గమనించాలని వారు కోరారు.

## పెద్ద శ్రీరాంపురంనకు ఆర్టీసీ రెండో సర్వీస్

### -డిపో మేనేజర్ కు గ్రామస్తుల సన్మానం



**సోంపేట, డిసెంబరు 17(వార్త):** కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం గ్రామానికి ప్రయాణికుల రద్దీ దృశ్య ఆర్టీసీ బస్సు రెండో సర్వీసును ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యార్థులు సోంపేట కంచల నుంచి రాకపోకలు గ్రామస్తులు వివిధ పనులపై పట్నాల నుంచి రాకపోకలు సాగిస్తూ ఒకే బస్సు పై ఆధారపడి రద్దీ ఎక్కువగా ఉంటుందని అదనంగా మరో బస్సు వెయ్యాలని ఎమ్మెల్యే అశోక్ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి స్థానిక టిడిపి నేత మాదిరి రామారావు తీసుకువెళ్లి ప్రయత్నం కొనసాగించారు. శ్యాంసుందర్ చొరవ చూపడంతో కృతజ్ఞతగా బుధవారం నాదెండ్ రామారావు ఆధ్వర్యంలో డిపో మేనేజర్కు దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ పల్లి కొల్లూరు మీదుగా అలాగే కొనక సువ్వాగడ కాలనీ తదితర గ్రామాలకు సర్వీసులు నడిపించాలని డిపో మేనేజర్ ను రామారావు విజ్ఞప్తి చేశారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్కు ఎంపిక



**సోంపేట, డిసెంబరు 17(వార్త):** జిల్లాస్థాయిలో నిర్వహించబోయే సైన్స్ ఫెయిర్ కు కంచిలి మండలం నుంచి ఎనిమిది పాఠశాలలో ఎంపికైనట్లు ఎంఈఓ 1 శివరాం ప్రసాద్, ఎంఈఓ 2 చిట్టిబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం కంచిలిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలను ఘనంగా నిర్వహించారు. తమ ప్రతిభను చాటుకున్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన జట్ల వివరాలు ఇలా ఉన్నాయి. సుష్టైనబుల్ అగ్రికల్చర్ లో కేజీబీవీ పాఠశాల, పెద్ద శ్రీరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాల, గ్రీన్ ఎనర్జీ విభాగంలో బొరగాం జడ్పీ ఉన్నత పాఠశాల, ఎనర్జి టెక్నాలజీలో డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, రీ క్రియేషన్ మ్యాథమెటికల్ మోడలింగ్లో ఎంఎస్ పల్లి ఏపీ మోడల్ పాఠశాల, హెల్త్ అండ్ హైజిన్ విభాగంలో డీజిపురం జడ్పీ ఉన్నత పాఠశాల, వాటర్ మేనేజ్మెంట్ విభాగంలో డిజిపురం ఉన్నత పాఠశాల, ఇండివిడ్యువల్ కేటగిరీలో బిఆర్ అంబేద్కర్ గు సైన్స్ ఫెయిర్ లో పాల్గొని జిల్లాకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## పోలీస్ సేవలు-సైబర్ భద్రతపై అవగాహన



**సారవకోట, డిసెంబరు 17(వార్త):** చిన్న కిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ సేవలు, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శక్తి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుల్ ద్రాక్షాయిని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పోలీస్ చట్టాలు, శక్తి యాప్ వినియోగం గురించి వివరించారు. అపరిచితుల నుంచి వచ్చే సందేశాలు, కాల్స్ వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలు ఎలా జరుగుతాయో స్పష్టంగా అవగాహన కల్పించారు. అపరిచితులను నమ్మి మోసపోవద్దని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితుల్లోనైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా చెప్పుకోవాలని ప్రోత్సహించారు. పోలీస్ సేవలు ప్రజల భద్రత కోసం ఎలా పనిచేస్తాయో వివరించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న సహాయ మార్గాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో భద్రతపై చైతన్యం పెంపొందించిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**నరసన్నపేట, డిసెంబరు 17(వార్త):** పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ఇప్పటి నుంచే విద్యార్థులు నిరంతరంగా కృషి చేయాలని డిప్యూటీ డీఈఓ విజయకుమారి సూచించారు. బుధవారం నరసన్నపేట పీఎం శ్రీ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన డిప్యూటీ డీఈఓ, పదో తరగతి పరీక్షలను లక్ష్యంగా చేసుకుని విద్యాశాఖ రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ను సమర్థవంతంగా అమలు చేస్తే తప్పక మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రణాళిక ప్రకారం రోజువారీ అధ్యయనం, పునశ్చరణ, సందేహాల నివృత్తిపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడిన ఆమె, యాక్షన్ ప్లాన్ను క్రమబద్ధంగా అమలు చేసి విద్యార్థుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) ఉప్పాడ శాంతారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పలాసలో రేపు విద్యుత్ అంతరాయం

**పలాస, డిసెంబరు 17(వార్త):** పలాస 132/33 కేవి సబ్ స్టేషన్ లో విద్యుత్ నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 11:00 నుండి మధ్యహ్నం 13:00 వరకు పలాస మండలం లో గల గ్రామాలలో పాతజాతీయ రోడ్డు 5, అన్నపూర్ణ ఆశ్రమం, పలాస టౌన్ కె టి రోడ్ నుండి మోగిలిపాడు వరకు హరిశంకర్ థియేటర్ నుండి రెంటికోట వరకు ,ఆర్ ట్టీసీ కాంప్లెక్స్ నుండి లక్ష్మీపురం టోల్ గేట్ వరకు గాంధీనగర్, హరిజన వీధి, బ్రాహ్మణ వీధి పాతజాతీయ రోడ్డు 5, రోడ్,శ్రీనివాసనగర్, ఎంపీడీవో ఆఫీస్ పరిసరాలు, సూధికొండ, రోటరీనగర్, నెమలి నారాయణపురం తదితర పరిసరాలకు మరియు తదితర విద్యుత్ నిలుపుదల చేయబడును కావున విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడుతుందని పలాస డివిజన్ , విద్యుత్ శాఖ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.





## ఏకీకృత కుటుంబ సర్వేపై శిక్షణ

**జలుమూరు, డిసెంబరు 17 (వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న "పరిశుభ్రమైన, పచ్చని గ్రామం" కార్యక్రమంలో భాగంగా బుధవారం జలుమూరులోని ఎంపీడీఓ కార్యాలయ పరిధిలో ఏకీకృత కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జలుమూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ శిక్షణకు %ూూ%లు, %ాం+% సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో జలుమూరు ఎంపీడీఓ చిన్నఅముడు, డిప్యూటీ ఎంపీడీఓ పాల్గొని సర్వే నిర్వహణ విధానం, డేటా సేకరణ ప్రాముఖ్యతపై వివరించారు. గ్రామాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించడంలో ఏకీకృత కుటుంబ సర్వే కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధికార యంత్రాంగానికి మద్దతు ఇవ్వాలని ఎంపీడీఓ కోరారు. ప్రతి ఒక్కరు తమ మరియు తమ కుటుంబ వివరాలను సరిగా నమోదు చేసుకోవాలని, అలా చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వరకు చేరతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల %ూూ%లు, %ాం+% సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణను విజయవంతం చేశారు.

## పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



**ఇచ్ఛాపురం, డిసెంబరు 17 (వార్త):** పదవ తరగతి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి చదువు కొరకు ఇన్ఫర్మేషన్ ను తీసుకుంటున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోలిగాం ప్రధానోపాధ్యురాలు ప్రమీల కుమారి మరియు హిందీ ఉపాధ్యాయుడు నరేంద్ర నాథ్ పట్నాయక్ లు చెప్పారు. రానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్ష లో శత శాతం ఉత్తీర్ణత కోసం కృషి చేస్తునట్లు తెలిపారు.

## డిజిటల్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**శ్రీకాకుళం, డిసెంబర్17(వార్త):** ప్రస్తుత సమాజంలో యువత ను, సామాన్యులను పీడిస్తున్న డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ గేమ్స్ వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆర్జీయూకేటీ (ఐఐఐటీ) శ్రీకాకుళం డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం ఎచ్చెర్ల, ఎస్.ఎం పురం, ఎస్.ఎస్.ఆర్.పురం, కేశవరావు పేట, బురిడి కంచరాం గ్రామాల్లో ఐఐఐటీ జాతీయ సేవా పథకం యూనిట్లు 1, 2, 3, 5, 6 ఆధ్వ ర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, బాల్యంలో క్రీడల ఆవశ్యకతను వివరిస్తూ సామాజిక సమస్యలపై చైతన్య ర్యాలీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో డా. ముని రామకృష్ణ, డీన్ డా.శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డా. వాసు, వెల్ఫేర్ డీన్ డా. రవి, క్యాంపస్-2 ఇన్చార్జి సాగర్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు, ఆయా యూనిట్ల ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు వలంటీర్లు పాల్గొని డిజిటల్ లిటరసీ, గ్రామ వికాసంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## 19న బీచ్ గేమ్స్ రాష్ట్ర జట్టు ఎంపికలు

**శ్రీకాకుళం, డిసెంబర్17(వార్త):** ఖేలో ఇండియా రెండో విడత బీచ్ గేమ్స్-2026లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ ఈ నెల 19న నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎ.మహేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని కృష్ణా రివర్ బేసిన్ (మణిపాల్ హాస్పిటల్ వద్ద) వేదికగా బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, బీచ్ సెపక్ తక్రా, బీచ్ సాకర్ అంశాల్లో పురుషులు, మహిళలకు విడివిడిగా ఈ ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ పోటీలు ఓపెన్ కేటగిరీలో జరుగుతున్నందున జిల్లాకు చెందిన పాఠశాల, కళాశాల విద్యార్థులు, యువతీ యువకులు, ఉద్యోగులు ఎవరైనా పాల్గొనవచ్చునని ఆయన వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల జాబితా లేదా పుట్టిన తేదీ ధృవీకరణ పత్రంతో ఈ నెల 19న ఉదయం 8 గంటలకు నిర్ణీత వేదిక వద్ద రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇతర వివరాలకు 7680075375 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఫిబ్రవరి 28లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**శ్రీకాకుళం, డిసెంబర్17(వార్త):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ 2026 జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ లోగా తప్పనిసరిగా తమ జీవన ప్రమాణ పత్రములు (లైఫ్ సర్టిఫికెట్) సమర్పించాలని ఉప ఖజానా అధికారి చింతాడ రామారావు తెలిపారు. శ్రీకాకుళంలోని హెడ్ క్వార్టర్స్ ఉప ఖజానా కార్యాలయం పరిధిలో 6,790 మంది పింఛనుదారులు ఉన్నారని, వీరందరూ నెట్ సెంటర్లలో గాని లేదా దగ్గరలోని ఖజానా కార్యాలయాల్లో గాని జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా తమ పత్రాలను సమర్పించాలన్నారు. అనారోగ్యం లేదా వృద్ధాప్యం కారణంగా బయోమెట్రిక్ నమోదు చేయలేని వారు సంబంధిత ఉప ఖజానా కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అంతేకాక, జీ.ఓ. 315 ప్రకారం పింఛను పొందుతున్న అవివాహిత మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్న ఫ్యామిలీ పెన్షన్‌దారులు, ఉద్యోగం చేస్తూ ఫ్యామిలీ పెన్షన్ పొందుతున్న వారు సంబంధిత పత్రాలతో శ్రీకాకుళం ఉప ఖజానా కార్యాలయాన్ని సంప్రదించి జీవన ప్రమాణ పత్రాలను సమర్పించాలన్నారు.

# మకర తోరణం నిర్మాణానికి ముందడుగు

### -నరసన్నపేట సీతారామాలయంలో తయారీ పనులకు శ్రీకారం



**నరసన్నపేట, డిసెంబరు 17(వార్త):** నరసన్నపేటలోని రాజీవ్ నగర్ కాలనీ, పురుషోత్తం నగర్ కాలనీ పరిధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సీతారామ ఆలయంలో సీతారామ లక్ష్మణుల మూల విరాట్ విగ్రహాలకు మకర తోరణం తయారీకి బుధవారం ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మకర తోరణం తయారీదారుడు గరుగు రాంజీ ఆలయానికి చేరుకుని కొలతలు తీసుకున్నారని రాజీవ్ సేవా సంఘం అధ్యక్షులు పతివాడ గిరీశ్వరరావు తెలిపారు. ధనుర్మాసం ప్రారంభం శుభ తరుణాన్ని పురస్కరించుకుని, మకర తోరణం తయారీకి సంబంధించి సర్పంచ్ బురళ్ల శంకరరావు సమక్షంలో రూ.10,000లను అడ్వాన్స్‌గా అందజేయడం జరిగిందన్నారు. భక్తుల సహకారంతో ఈ మకర తోరణం భవ్యంగా నిర్మించాలనే సంకల్పంతో ఆలయ కమిటీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామ ఆలయం ప్రధాన అర్చకులు వనమాలి బాలకృష్ణ శర్మ, ప్రదీప్ కుమార్ శర్మ, వార్డు మెంబర్ అందవరపు పాపారావు, రాజీవ్ సేవా సంఘం కార్యవర్గ సభ్యులు బమిడిపాటి జగన్నాథ రావు, కుప్పిలి వెంకట రమణ, గండబల్లి లక్ష్మణ రావు, బొబ్బాది సూర్యనారాయణ, నిమ్మాడ అప్పన్న, బొమ్మాలి గణేష్, కుద్దాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మకర తోరణం తయారీ పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు భక్తులు, దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.

## మందాలమ్మ గుడి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్‌కు ఆమోదం

### - గెడ్డయ్యపేట పరిసర ప్రజలకు సౌలభ్యం



**నరసన్నపేట, డిసెంబరు 17(వార్త):** నరసన్నపేట మండలం గెడ్డయ్యపేట సమీపంలో పర్లాకిమిడి ప్రధాన రహదారిపై ఉన్న మందాలమ్మ అమ్మవారి గుడి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్‌కు అధికారులు మంజూరు చేశారు. ఈ నిర్ణయంతో స్థానిక ప్రజలకు, ముఖ్యంగా జగనన్న కాలనీలో నివసిస్తున్న వందలాది కుటుంబాలకు ప్రయాణ సౌలభ్యం మరింత మెరుగవుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, సుమారు వెయ్యి కుటుంబాలు జగనన్న కాలనీలో నివాసం ఉంటుండగా, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు అందుబాటులోకి రావాలంటే ఇప్పటివరకు దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. ఈ సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి మందాలమ్మ గుడి వద్ద రిక్వెస్ట్ స్టాప్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ఎంతో ప్రయోజనం పొందనున్నారని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని తీసుకున్న ఈ నిర్ణయంపై ఆర్టీసీ అధికారులను వారు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## పెన్షన్ రిటైర్డు ఉద్యోగుల హక్కు

*** సంఘ గౌరవ అధ్యక్షులు మల్లేశ్వరరావు * ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం**



**శ్రీకాకుళం, డిసెంబర్17(వార్త):** పెన్షన్ అనేది ఎవరి దయ కాదని, అది రిటైర్డ్ ఉద్యోగుల హక్కు అని సంఘ గౌరవ అధ్యక్షులు, ముఖ్య సలహాదారు బలివాడ మల్లేశ్వరరావు పేర్కొన్నారు. ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.సోమసుందరరావు అధ్యక్షతన స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన జాతీయ పెన్షనర్ల దినో త్సవంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఐఏఎస్ అధికారి డి.ఎస్. నకారా 1982లో సుప్రీంకోర్టు ద్వారా సాధించిన చారిత్రాత్మక తీర్పు వల్లే నేడు పెన్షనర్లు ఆర్థిక భరోసా పొందుతున్నారని కొని యాడారు. రాష్ట్ర పెన్షనర్ల జేఏసీ చైర్మన్ సిహెచ్. పురుషోత్తమ నాయుడు మాట్లాడుతూ అడిషనల్ క్వాంటం పెన్షన్ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పరిష్క రిస్తామని హామీ లభించిందని తెలిపారు. ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ పెన్షనర్లు జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 లోపు తమ జీవన ప్రమాణ పత్రాలను సమర్పించాలని సూచించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ పెన్షనర్లకు వైద్య పరీక్షల్లో ప్రత్యేక రాయితీలు కల్పిస్తామన్నారు. అంతకుముందు అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి నకారా చిత్రపటానికి నివాళులర్పించగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎస్.ఆర్.ఎస్. ప్రకాష్ రావు పిలుపు మేరకు దివంగత నేత కె. వీరభద్రస్వామి ఆత్మశాంతి కోసం సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. రెడ్ క్రాస్ సిబ్బంది గుండె జబ్బుల నివారణపై 'సి.పి.ఆర్' ప్రదర్శన చేశారు. ఇదే వేదికపై పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ శాఖల నుండి రిటైర్ అయి నూతనంగా సంఘం లో చేరిన బి. కృష్ణమూర్తి, బి. కుమారస్వామి, జి.ఎస్.ఆర్. గుప్తా, కె. నరసింహం, ఎస్. కామేశం తదితర 50 మందిని ప్రధాన కార్యదర్శి పి.ఎస్. ప్రసాదరావు పరిచయం చేశారు. ఈ వేడుకల్లో విశిష్ట సేవలు అందించిన సభ్యులను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పి.నరసింహమూర్తి, మంచు ఆనందరావు, పి. విశ్వనాథం, గొర్లె రామకృష్ణారావు, వి.నాగేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, పి.జోగారావు, అమరేశ్వరరావు, రామేశ్వరరావు, జి.ఆర్.వి.ఎస్. కృష్ణారావు, గణపతి ఆచారి, ఎం. రామారావు, బల రామకృష్ణారావు, బి. జానకిరామ్ పట్నాయక్, ఎన్.ఎస్. పండా, కె. రామ్మోహనరావు, జి. ఝాన్సీరాణి, ఎం. అన్నపూర్ణ, పి.అన్నపూర్ణ, జి. సత్యవతి, టి. లక్ష్మీబాయి, కె.రామ్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారత భవనం ప్రారంభం

**పలాస, డిసెంబరు 17 (వార్త):** పలాస కాశీ బుగ్గ మున్సిపాలిటీ మహిళా సాధికారత భవనంపై మెప్మా బిల్డింగ్ పైన మహిళలకు, పురుషులకు కాలకృత్యాలు తీర్చుకోవడానికి 7 లక్షల రూపాయలతో టాయిలెట్స్ ని నిర్మించడం జరిగింది . ఈ క్రొత్త భవనాన్ని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు చేతులమీదుగా బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు డి ఈ కనకరాజు మెప్మా సీఎం ఎం మోహన్, రాము, సిఎల్ఆర్పిలు, ఏఈలు మహిళా సంఘాలు స్థానిక పెద్దలు పాలవలస వైకుంఠరావు, వైస్రాజ రాజు, రామానందస్వామి, మున్సిపల్ సిబ్బంది తత్తలు పాల్గొన్నారు. అనంతరం క్రిస్టమస్ పండుగ సందర్భంగా పలాస మున్సిపాలిటీ ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ ఫాదర్, స్కూల్ టీచర్స్ జోగారావు మురళి, పద్మజ,ఉమా మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకి కేక్ను అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఐక్యమత్యంగా దేశ పురోగతికి పాటుపడి కులమత సామరస్యంతో ముందుకు నడవాలని దేవుడిని ప్రార్థిస్తూ మున్ముందు అందరి జీవితాలలో విజయాలు వెలుగులు నింపాలని భగవంతుని కోరుకుంటూనని చైర్మన్ తెలిపారు.

## నరసన్నపేట ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లో .. అభ్యుదయ సైకిల్ యాత్రకు ఏర్పాట్లు



**నరసన్నపేట, డిసెంబరు 17(వార్త):** నరసన్నపేట ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లో రేపు(గురువారం) జరగబోయే అభ్యుదయ సైకిల్ యాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, పాల్గొనే సైకిల్ యాత్రికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పోలీస్ అధికారులు ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ సౌకర్యాలు, ట్రాఫిక్ మళ్లింపులపై సమీక్ష చేపట్టిన పోలీసులు, యాత్ర ప్రశాంతంగా సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, కార్యక్రమంలో పాల్గొనే వారందరూ నియమాలు పాటించాలని, పోలీస్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. అభ్యుదయ సైకిల్ యాత్ర సామాజిక అవగాహనను పెంపొందించడంతో పాటు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచే లక్ష్యంతో నిర్వహించబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జ్ఞానభారతి స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్




**ఇచ్ఛాపురం, డిసెంబరు 17(వార్త):** జ్ఞాన భారతీ పాఠశాలలో పాఠశాల కార్యదర్శి సీఈఓ జోహార్ ఖాన్ అధ్యక్షతన రెండవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులతో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థులు తమ మోడల్స్ ను అతిథులకు వివరించారు. అద్భుతమైన మోడల్స్ తో ప్రాజెక్టులతో అతిథులను విద్యార్థి తల్లిదండ్రులను విద్యార్థులు ఆకట్టుకున్నారు. తమ అత్యుత్తమ ప్రతిభతో అందరిని అబ్బురపరిచారు. అతిథులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాష్ కుమార్ పండా, డి రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**మెళియాపుట్టి, డిసెంబరు 17 (వార్త):** ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మెళియాపుట్టి సబ్ ఇన్స్పెక్టర్ పీ. రమేష్ బాబు తెలిపారు. బుధవారం నాడు మండల కేంద్రంలో గల స్థానిక పోలీసు స్టేషన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హెల్మెట్ ధరించని వారికి, వాహనానికి సంబంధిత పేపర్లు, లైసెన్స్ లేని వాహనదారులకు అపరాధరుసుం విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వీచక్రవాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని అనేక అంశాలను వాహనదారులకు తెలియజేశారు.

## మహిళా సాధికారతకు పెద్ద పీట




**ఆమదాలవలస, డిసెంబర్17 (వార్త):** ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం స్వయం సహాయక సంఘం సభ్యుల కోసం నిర్వహించిన సూక్ష్మ వ్యాపారాభివృద్ధి, చిరు ధాన్యాల వాడకం, అవగాహన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొన్నారు. శిక్షణను విజయ వంతంగా పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల సభ్యులు చిరుధాన్యాలను ఆధా రంగా చేసుకుని సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు ఆదాయ వృద్ధికి చిరు ధాన్యాలు కీలకంగా మారుతున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజమే.. కూటమి ప్రభుత్వ ధ్యేయం

*** రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్**

*** డ్రగ్స్‌కి వ్యతిరేకంగా ఆమదాలవలసలో అభ్యుదయం సైకిల్ యాత్ర**




**ఆమదాలవలస, డిసెంబర్17(వార్త):** మత్తు రహిత సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర గొప్ప సామాజిక ఉద్యమమని తెలిపారు. బుధవారం ఆమదాలవలస పట్టణంలో అభ్యుదయం సైకిల్ యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్నే కాదు, కుటుం బం, సమాజం భవిష్యత్తునూ నాశనం చేస్తాయన్నారు. ప్రతి పౌరుడు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమా లకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మత్తు వ్యతిరేక ఉద్యమం విస్తరించాలన్నారు. శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచేందుకు, అవగాహన కల్పించేందుకు గాను పోలీసు శాఖ అభ్యుదయం సైకిల్ యాత్రను చేపడుతోందని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివాల సూర్యనారాయణ, టీడీపీ పేత మొదలవలస రమేష్, జనసేన ఇంచార్జ్ రామ్మోహన్, మార్కెఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, మహిళలు పాల్గొన్నారు.






Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546